ఉండ్రుగొండ గిరులు పర్యాటక సిరులు, సూర్యాపేటకు పది కిలోమీటర్ల దూరంలో, ఉండ్రుగొండ, ధర్మాపురం, మొఘ్షామదాపురం, హిమాంపేట, దురాజ్‌పల్లిని ఆనుకొని దాదాపు వెయ్యిఎకరాల అభయారణ్యంలో ఉన్న ఈ ఎనిమిది కొండలు ప్రాకృతిక సౌందర్యానికి మచ్చుతునకలు. పల్లెసీమల గుప్పిట పచ్చని చీరకట్టులో ఒదిగిన ఈ గిరుల సోయగం ప్రకృతి చేసిన అద్భుతం. మిన్నంటే కొండలు, లోతైన లోయలు, పిల్లగాలుల సవ్వడులు, ముసురులో తడిచిన గిరుల కురలనుండి జాలువారే యేరుల సయ్యాటలు, ఏరులై పారిన నీటితో ఏర్పడ్డ కొలనులు, సూర్యరశ్మి కౌగిలిలో కొండలపై పసిడి వన్నెల తళతళలు, కోతి మూకల కిటకిటలు, పర్యాటకులను మంత్రముగ్దులను చేస్తాయి. ఈ అంతులేని సౌందర్యం చూసి తరించాల్సిందే తప్ప వర్ణింపజాలనిది. ఈ గుట్టపైన కొలువైన  స్వయంబు శ్రీ ఉండ్రుగొండ లక్ష్మీనరసింహ స్వామి అడిగిందే తడవుగా వరాలిచ్చే అభయప్రదాతగా ప్రసిద్ధి.

ఉండ్రుగొండ ఓ మంచి పర్యాటక ప్రాంతము అని అనడంలో ఏ మాత్రం సందేహము లేదు. కానీ దానితోపాటు కాలగర్భంలో కనుమరుగవుతున్న  కంచికి చేరని కథలు ఎన్నో ఈ గిరిదుర్గంలో దాగి ఉన్నాయి అనేది కూడా వాస్తవామే. అందుకు నిదర్శనం ఈ గిరులపైన శిధిలావస్థల్లో ఉన్న ఎన్నో దేవాలయాలు, ఆ ప్రాకారాలలో చెక్కిన చక్కని శిల్పసంపద, ద్వారముల అడుగుభాగమున చెక్కబడిన పూర్ణ కుంభములు, రాజులు త్రవ్వించిన గుండములు, బావులు, నీటికొలనులు, రాజులు కట్టించిన ఎత్తయిన రాజదర్వాజలు, కోటగోడలు, నివాసగ్రుహములు, రాణివాసపు సౌధములు, ఎత్తయిన ప్రాకారాలు, పహారాలు, నర్తకి గృహాలు, కళ్యాణమండపాలు, చావడులు, శిలాశాసనాలు మొదలగు రాజప్రతీకలు ఎన్నో కలవు. ఈ గుట్టలలో మధ్య రాతియుగపు(Megalithic Age) ఆనవాళ్ళు కూడా పుష్కలంగా వున్నాయి, దానికి పదుల సంఖ్యలో లభ్యమయిన రాక్షస గూళ్ళే(Cairns) నిదర్శనము.  ఇక్కడి నరసింహస్వామి దేవాలయములో వెలసిన మూర్తి కూడా ఆరువేల సంవత్సరాలనాటిదిగా పురావస్తు శాఖవారు గుర్తించారు.

ఉండ్రుగొండ గిరిదుర్గమును క్రీస్తు శకము మూడు నుండి అయిదు శతాబ్దముల మధ్యన విష్ణుకుండినులు పాలించేవారని చరిత్ర చెబుతున్నది[1]. విష్ణుకుండినులు తెలంగాణలోని ఇంద్రపాలనగరం (ఇంద్రపురి) రాజధానిగా పాలన ప్రారంభించారు. వీరి కాలంలో జైనమతం క్షీణ దశలో ఉంది. జైనుల్లో దిగంబరులు, శ్వేతాంబరులు అని రెండు వర్గాలు

[1] B.N shastry – Nalgonda Mandala Sarvasvamu, Page-535

ఉండేవి. తెలంగాణలో జైనమతం క్షీణించడానికి 'కాపాలిక' జైనులు కారకులు[2]. ఉండ్రుగొండ గుట్టలచుట్టూరా ఉన్న పదహారు కపాలిక బైరావుల మూర్తులు వీరి కాలములోనే ప్రతిష్ఠించబడ్డాయని గ్రామస్తులు చెబుతారు. మునులగుట్ట అనే పేరుగల గుట్టలో మునుల మఠనిర్మాణాలు, వారి ఆవాసాలు ఇప్పుడికీ చెక్కుచెదరకుండా వున్నాయి. తద్వారా ఇక్కడ విష్ణుకుండినులు పాలించియున్నారని స్పష్టత ఏర్పడుతున్నది. అంతేకాక వీరి ఏలుబడిలో ఈ గిరి ఇంద్రకొండ పేరుతో వృద్ధిలోనున్నదని ప్రతీతి. ఆతరువాత కాలక్రమేణా ఉంద్రకొండ, ఆతరువాత ఉండ్రుగొండగా మారినది.

ఉండ్రుగొండ, విష్ణుకుండినుల పాలానానంతరం కొన్ని శతాబ్దాలపిమ్మట కళ్యాణ చాళుక్యుల వశంలో ఉనట్టుగా ప్రముఖ చరిత్రకారుడు B N శాస్త్రిగారు పలు పుస్తకాల్లో లిఖించారు. చాలాకాలము పశ్చిమ తెలంగాణములో రాష్ట్రకూటులకు సామంతులుగా ఉండి తరువాత స్వతంత్రులయ్యారు. క్రీ.శ. 969లో చివరి రాష్ట్రకూట రాజు మూడవ కృష్ణ, గతించిన పిదప వారి రాజ్యము విచ్చిన్నమయింది. గిరిదుర్గములలో వున్న జంట వీరుల చాళుక్యశైలి శిల్పాలు, ఇక్కడ వీరి మనుగడకు నిదర్శనం. విష్ణుకుండినులనంతరం వారు కట్టించిన దుర్గములు శిధిలముకాగా కళ్యాణ చాళుక్యులచే పునఃనిర్మించబడినది.

ఉండ్రుగొండలో కళ్యాణ చాళుక్యుల పిమ్మట, మిత్ర రాజులయిన కందూరు చోళులు వీరి సామంతరాజులుగా ఇక్కడ ఏలుబడి చేసినారని చరిత్రకారులు చెబుతారు[3]. ఈ దుర్గం క్రీస్తు శకం 1040 నుండి 1290 వరకూ కందూరి చోళ రాజులు పదిహేడు మంది, పట్టణానికి సమీపంలోని పానగల్లును రాజధాని చేసుకుని 250 సంవత్సరాలు పరిపాలించారని తెలుస్తుంది[4]. కందూరు చోళులు గొప్ప శైవభక్తులు. తొండై చోళ మహారాజు, కాలముఖ శైవత్వాన్ని అనుసరించే రామేశ్వర పండితునికి నగదు దానం చేసినట్టుగా, శాసనములో పేర్కొని వున్నది[5]. వీరి హయాములో రాజమందిరాలు, నర్తికి గృహం, కొలిమిచావడి, గిరిచుట్టు ఉన్న ప్రహరి గోడలు వంటి నిర్మాణాలు జరిగినవి.

కందూరు చోళుల అనంతరం, ఉండ్రుగొండని, సామంతులయిన రేచెర్ల పద్మనాయకులు ఏలినారని వినికిడి. దుర్గములో నిక్షిప్తమయిన ఒకానొక శాసనములో రేచెర్ల

[2] http://www.sakshieducation.com/Story.aspx?nid=115192
[3] B.N shastry – Nalgonda Mandala Sarvasvamu, Page-535
[4] http://m.navatelangana.com/article/ankuram/35640
[5] http://www.recruitmenttopper.com/telangana-history-kandur-chola-dynasty/4067/

నలదాచనాయుడు ఈ దుర్గాధిపతిగా నియమితుడయి పాలించుచుండెనని లిఖించబడి వున్నది. క్రీ.శ 1202 లో చెవిరెడ్డి బేతిరెడ్డిలు, రాణి రుద్రమ దేవికి సైన్యాధ్యక్షులుగా వుండి, పిల్లలమఱ్ఱి నుండి నాగులపాడు వరకు ఉంద్రకోట మీదుగా వారి పరిపాలన సాగించినారు. కాకతీయ సామ్రాజ్యంలో రేచెర్లనాయకుల వీరపరాక్రమాలకి ఎర్ర తివాచి పరచి ఎన్నో సత్కారాలు చేసి, బిరుదులు ఇచ్చి, ప్రశంసలు కురిపించేవారు. నలదాచ నాయకుడు, ప్రతాపరుద్రుని కొలువులో పేరుప్రఖ్యాతలుగాంచిన సేనాధిపతి వెన్నమ్మ నాయకుడి రెండవ సంతానము, రేచెర్ల సంస్థానంలో నాలుగవ తరము. నలదాచ అన్న ఎర్రదాచలు, ప్రతాపరుద్ర మహారాజు కొలువులో సేనాధిపతిగా పనిచేసినారు. వీరిరువురు మహా పాండ్య యుద్ధములో ప్రముఖ పాత్ర పోషించినారని వెలుగోటి వంశవల్లిలో పేర్కొనబడినది[6]. మొదటగా, గొల్లపల్లి వద్ద జరిగిన భీకరపోరులో పాండ్యుల సైన్యాధ్యక్షుడైన కుంట్లూరి ఇమ్మదిని హతించి, ఆపై కంచిలో జరిగిన యుద్ధములో వీరులవలె తొంబైవేల పాండ్యుల సైన్యసమూహమునకు ఎదురెళ్ళి కత్తికో కండగా నరికినారు. ప్రతాపరుద్ర మహారాజు కనుసైగతోనే, ఆకలి మీదున్న సింహమువలె, ఏనుగుని సైతం నేలకొరించి, అయిదుగురు పాండ్యరాజులని సమూలముగా మట్టికరిపించినారు. వీరి వీరపరాక్రమానికి మెచ్చి మహారాజు ప్రతాపరుద్రుడు వీరికి పంచ పాండ్యదల విభల అని బిరిదు ఇచ్చి సత్కరించినారు. వీరిచేతులో పడి, నెల్లూరు మన్నెదొరలెందరో తోకముడుచుకున్నారు[6]. నలదాచ మహారాజుకి ఇద్దరు సంతానం మాధవనాయకుడు, దామనీడు. ఆతరువాత సింగమనాయకుడు, వారి సంతానము కూడా ఉంద్రుగొండ చక్రవర్తులుగా వున్నారని కొన్ని పుస్తకాల్లో లిఖించబడి వున్నది[7].

క్రీ.శ 1323 కాకతీయ పరిపాలనలో ఆఖరి వారగు మరియు ప్రసిద్ధి వారగు ప్రతాపరుద్ర మహారాజు దివంగతుడయిన పిమ్మట ఓరుగల్లు, ఢిల్లీ సుల్తాను ఉలుఘ్ ఖాన్ కైవసమయినది. అతడి పాలనలో అరాచకాలకు హద్దులేకుండా పోయినవి, అకృత్యాలు మిన్నంటినవి, దేవుడి విగ్రహములు నాశనం చెయ్యబడినవి. తామ్ర శాసనములు కాల్చివేయబడినవి, బ్రాహ్మణులపై ఆగడాలు, అగ్రహారాలలో అత్యాచారాలు జరిగినవి. హిందూత్వ మనుగడ కొరకై రేచెర్ల రాజులూ, రెడ్డి రాజులూ, ముసునూరి నాయకులూ కలిసికట్టుగా తెలుగు రాజ్య స్థాపనకు పూనుకున్నారు. ఇందులో ముఖ్య నాయకులు రేచెర్ల సింగమనాయకుడు, ప్రోలయ వేమారెడ్డి మరియు ముసునూరి ప్రోలయ నాయకుడు.

---

[6] velgoti vamshavalli page: 5-6
[7] Anantharam geetha

ముసునూరి ప్రోలయ నాయకుని అధ్యక్షతన, ఢిల్లీ సుల్తానుల పైన యుద్ధముచేసి తెలుగునాడు నుండి పారద్రోలి, తెలుగు ఖ్యాతి ప్రపంచానికి చాటెను[8][9]. ఢిల్లీ సుల్తాను నుండి విడిపోయిన అహ్మద్ షా బహ్మన్ సుల్తాను, దక్కన్ లో గోల్కొండ దుర్గము నుండి పరిపాలన చేసి బహమనీ స్వతంత్ర సామ్రాజ్యము ఏర్పరుచుకోనేను, పూర్వవైభవమునకు పాటుపడెను .

కాలక్రమేణా, కొన్ని దశాబ్దాల పిదప రేచెర్ల రాజులకి, ముసునూరి నాయకులకి అంతర్యుద్ధములు మొదలయినవి, అవి చిలికి చిలికి గాలివానగా మారి భీకర పోరులకి దారి తీసినవి. ఇరువురు ఉనికి కొరకై పాకులాడినారు. ఉండ్రుగొండను పాలించిన సింగమనాయకుని కుమారుడు అనవోతు నాయకుడు బహు పరాక్రమవంతుడు, అపర చాణుక్యుడు. క్రీ.శ 1368 లో ఇతడు బహ్మనీయుల సహాయంతో, ఓరుగల్లుపై దండయాత్ర చేసినాడు. జైత్రయాత్రలలో తేలియాడుతున్న ముసునూరి నాయకులని సవాలు చేస్తూ రేచెర్ల నాయకులు అతివీర భయంకరంగా ఉగ్రనరసింహులయి, ఎదురొచ్చిన ముష్కరుల తొడలు విరిచి ముసునూరి సామ్రాజ్యాధిపతి అగు కపయనాయకుడిని హతమార్చి ఓరుగల్లు కోటపైన విజయఢంకా మోగించినారు. ఆతరువాత మిగిలిన ముసునూరినాయకులు విజయనగర ఆస్థనంలో కొలువు తీరినారని వినికిడి[10].

ఎన్ని యుద్ధాలు జరిగినా 15 వ శాతాబ్దం వరకు కూడా ఉండ్రుగొండ కోటపై ఏ రాజు దండెత్తినట్టు దాఖలాలు అయితే లేవు. రేచెర్ల నాయకులూ కాలానుగుణంగా ఆ కోటని వారి పద్ధతులలో శత్రుదుర్భేగ్యముగా నిర్మించుకునట్టు తెలుస్తుంది. కోట శైలి, రాచకొండ, దేవరకొండ కోటలని పోలి వుంటుంది. ఇలా స్వతంత్ర రాజులుగా, కొన్ని దశాబ్దాల వరకు, రేచెర్ల నాయకులు వారి వారి కోటలు నిర్మించుకుని ఏలుబడి చేసినారు. ఈసమయములో తెలంగాణ అంతయు వీరి ఆధీనములో ఉన్నట్టుగా తెలుస్తుంది. అయితే రేచెర్ల నాయకులకి, బహమనీ సుల్తానులు భస్మాసురులుగా తయారయినారు. వీరుకూడా ఢిల్లీ సుల్తానుల వలే వారి రాజ్యాలలోని ప్రజలని, బానిసలుగా చేసి, హింసించి భయభ్రాంతులకి గురిచేసేవారు. వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు రేచెర్ల నాయకులు పలుమార్లు యుద్ధాలు చేసినారు. అలా చిన్న రాజ్యాలు ఎన్నో చేతులు మారినవి. కాగా

[8] Decisive Battles India Lost (326 B. C. to 1803 A. D.)
[9] Musunuri Prolaya Nayaka – The History of Telugu Saffron Warriors

[10] http://www.telangana360.com/2014/04/recherla-chiefs.html

దినదిన ప్రవర్ధమానంగా బహమనీ సుల్తానులు వారి రాజ్యవిస్తరణ సాగించినారు. ఈ క్రమములో బహమనీలు, రేచెర్ల రాజులతోనే గాక, ఇటు విజయనగర సామ్రాజ్యంతో, అటు కాలింగ గజపతులతో యుద్ధాలు చేసేవారు. కాకతీయానంతరం ఏర్పడ్డ మరో పెద్ద సామ్రాజ్యం విజయనగర సామ్రాజ్యం. వీరుకూడా ముసునూరి నాయకుల బాటలో తెలుగు దేశాన్ని స్థాపించాలనే ధ్యేయముతో ముస్లిం పాలకులని పారద్రోలాలని పట్టువదలని విక్రమర్కులవలె పోరుబాటపట్టారు. 1417 క్రి.శ విజయనగర పాలకులు బహమనీ సుల్తానులపై దండెత్తినప్పుడు లక్ష్యానికి కట్టుబడి వున్న రేచెర్ల నాయకులూ విజయనగర పాలకులకు తోడ్పడి ఉంద్రుగొండ సమీపములోని పానగాల్లుని బహ్మనీయుల నుండి కైవసము చేస్కున్నారు. ఈ యుద్ధములో అనపోఖ నాయుడు యుద్ధములో వీరస్వర్గముపొందినాడు. ఆ తరువాత ఉంద్రుగొండ చక్రవర్తి అయినటువంటి సింగమ నాయకుని సంతతి అగు మదన నాయకుడు, సింహాసనముని అధిరోహించెను. ఈ యుద్ధానంతరము బహమనీ సుల్తాన్ అగు అహ్మద్ షా విజయనగర చక్రవర్తి అగు దేవరాయునితో శాంతి ఒప్పందము చేస్కున్నపటికకీ వెన్నుపోటు నెపముతో కోపాగ్ని హోత్రుడయి వరంగల్లు, ఉంద్రుగొండ, దేవరకొండ, రాచకొండ వంటి ముఖ్యదుర్గాలను ఆక్రమించుకొనెను. ఇలా బహ్మనీయుల జైత్ర యాత్ర సాగుతున్న తరుణములో కలింగ గజపతిరాజుల నుండి ఎదురుదెబ్బ తగిలినది. గజపతులతో యుద్ధము చేస్తున్న సమయములో సైనిక బలము తీవ్రముగా దెబ్బతిన్నది, తీవ్ర ప్రాణ నష్టము జరిగినది బహ్మనీయులకు, ఈ అదును చూసుకొని రేచెర్ల నాయకులు బహమనీ సుల్తానగు అజాం ఖాను మీద దండయాత్ర చేసి తిరిగి కోటలను చేజిక్కిన్చుకున్నారు[11]. మదనాయకుని తరువాత అనపోతనాయకుడి కుమారుడగు సింగమ నాయకుడు క్రి.శ 1430-1475 వరకు ఏలుబడి సాగించినాడు. కపిలేశ్వర గజపతి మహారాజు సహాయముతో రేచెర్ల నాయకులు తెలంగాణాలోని వరంగల్లుతో సహా అన్ని కోటలని ముస్లిములనుండి కైవసము చేసుకుని బహ్మనీయులని తెలంగాణా ప్రాంతమునుండి పారద్రోలారు అని క్రి.శ 1461 నాటి హరివీరదేవ శాసనములో నిగూడపరచియున్నది[12].

కపిలేశ్వర గజపతి కళింగదేశ మహారాజు, గజపతి వంశాంకురుడు. ఈయన రాజ్యములో రేచెర్ల నాయకులు, మరల సామంతులయ్యిరి. వీరి పాలనలో రాజ్యము బెంగాల్ లోని

---

[11] http://www.telangana360.com/2014/04/recherla-chiefs.html
Velicherlla plates, Bhariati, Aug. 1936.
[12] Velugotivari Vamsavali

హూగ్లీ నుండి తెలంగాణా లోని  ఉండ్రుగొండ కూడా ఒక సరిహద్దుగా తమిళనాడులోని తిరుచురపల్లీ వరకు విస్తరించివున్నది.  వీరు యుద్ధరంగములో కొన్ని వేల ఏనుగుల సమూహముతో ముష్కులపై వీరంగం చేసేవారని అందుకే గజపతి అని పేరుగాంచారని, వీరి సైన్యం దేహధారుడ్యంతో పటిష్టంగా ఉంటుందని, KA నీలకంటి శాస్త్రి గారు ఒక పుస్తకములో పేర్కొనినారు[13]. కపిలేంద్ర మహారాజుకి ఇద్దరు కుమారులు, వారి పేరులు పురుషోత్తమ, హంవీర. కపిలేంద్ర గజపతి క్రి.శ 1466 లో మరణించారు. తండ్రి కపిలేంద్ర గజపతి పెద్దవాడయిన హంవీరుని కాక చిన్నవాడయినా పురుశోత్తమునికి రాజ్యము కట్టబెట్టగా, అది జీర్ణించుకోలేని హంవీరుడు తిరిగి బహ్మనీయులని ఆశ్రయించి పురుషోత్తమునిపై యుద్ధము చేసి, ఒప్పందము ప్రకారము తెలంగాణని బహ్మనియుల పాలు చేసి కోస్తాంధ్రను గోదావరి వరకు రాజ్యమును ఏర్పరుచుకోనేను. అలా తెలంగాణా ప్రాంతము తిరిగి బహ్మనియుల వశమయినది [14]. అటుపై మూడు దశాబ్దాలు, తెలంగాణ ప్రాంతమంతయు బహ్మనియుల గుప్పిట్లో నలిగిపోయినది. ప్రజలని బానిసలుగా చేసి అమ్మేవారని, ఎదురుతిరిగిన వారి గుడ్లుపీకేసేవారని, నాలికలు కోసేవారని, వీరి హయాములో వీరి అకృత్యాలు ఆగడాలు పరాకాష్టకు చేరినవని షితాబ్ ఖాన్, వరంగల్ అను పుస్తకములో పెరుకొన్నారు[15].

శీతాబ్ ఖాన్ అసలిపేరు సీతాపతి. ఈయన బహ్మనీయుల పాలనలో మతమార్పిడి చేసుకొని శీతాబ్ ఖాన్ గా మారినాడు. శీతాబ్ ఖాన్ బహ్మనిసుల్తాను హుమాయున్ షా పాలనలో క్రీ.శ 1480 నుండి 1485 వరకు రాచకొండ నాయకుడిగా పనిచేసినాడు. ఆతని పరక్రమశైలితో అనధిక కాలములోనే మంచి స్ధానాన్ని సంపాదించుకున్నాడు.  అయితే హుమాయున్ షా పరమ నీచుడు, ఛండాలుడు, ఈయన అరాచకాలని చూడలేక, వీరి ఆగడాలనుండి ప్రజలని తన కుశాగ్రబుద్ధితో అతని పరిధిమేర కాపాడేవాడు. అందువలనే బయట ఇన్ని అరాచకాలు జరుగుతునప్పటికిని ఉండ్రుగొండలో దేవుడి విగ్రహాలు ధ్వంసం అయినట్టు ఇప్పడికి దాఖలాలు లేవు. హుమాయున్ షా, విచక్షణారహితంగా ప్రజల మానప్రాణాలతో ఆడుకోనేవాడని; ఎంతటి నీచుడో చెబుతూ చరిత్రకారుడు ఫెరిష్ట అతని పుస్తకములో పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రజలు చావోరేవో తేల్చుకోలేక కష్టాలు గట్టెక్కాలని, దేవుడి పయిన భారం వేసి బ్రతుకీడ్చేవారు.

---

[13] Further sources of Vijayanagara History, KA Neelakanta shasthri 1946
[14] http://www.recruitmenttopper.com/telangana-history-bahmani-kingdom-1347-1528-a-d/4163/
[15] shitabkhan of warangal, 1932

ప్రతాపరుద్ర గజపతి, కపిలేశ్వర గజపతి మనమడు, పురుషోత్తమ దేవ గజపతి కుమారుడు. పురుషోత్తమ గజపతి తదనంతరం క్రి శ 1497 పదిహేడేళ్ళ పిన్న వయసులోనే ప్రతాపరుద్ర దేవ, గజపతి సామ్రాజ్య సింహాసనం అధిరోహించినాడని భక్తీ భాగవత మహా కావ్యంలో పేర్కొన్నారు. తండ్రి మరణించిన వెంటనే, అటు గౌడ సామ్రాజ్యం ఇటు బెంగాల్ సుల్తానులు కవ్వింపు చర్యలకు పాల్పడినా, పొంచివున్న ప్రమాదాన్ని ముందే పసిగట్టి, దీటుగా రక్షణ చర్యలు ముమ్మరం చేసినారు. ఆతరువాత మూడేళ్ళలో వారి ఎత్తులకి పైఎత్తులు వేసి ఇరువురిని చిత్తు చేసి విజయకేతనం ఎగురవేసినారు[16].

క్రి శ 1500 శితాబ్ ఖాన్ బహ్మనీయుల ఆగడాలకు అడ్డుకట్ట వేయతలచి, ప్రతాపరుద్రుని వేడుకొనగా, పరిస్థితులు తెలుసుకున్న గజపతి ఉగ్రనరసింహుడై ఊగిపోయెను. ఈయన తండ్రి పాలనలో కొండవీడు ప్రాంతానికి అధిపతిగా ఉన్నందువల్ల అక్కడి అనుకూలప్రతికూలతలు ముందే ఎంచి కటాకములు ముందుగానే ఏర్పరుచుకోనెను. ప్రతాపరుద్రుడు, ముష్కరులను సంహరించే కాలరుద్రునివలె, బారులుతీరిన సైన్యదళం, లక్షల సుశిక్షితులయిన విలుగాళ్ళతో, వేల గజరాజ, అశ్వముల సమూహంతో, కదిలివస్తున్న గజపతిని చూసి బహ్మనీయులు గడగడ వణికెను. శితాబ్ ఖాన్ సహాయముతో బహ్మనీయుల అంతుతేల్చి వారి ఆధీనములోనున్న కోటలని తిరిగి కైవసము చేసుకొనెను. ఆతరువాత అదే విజయోత్సాహముతో విజయనగర కోటను స్వాధీనపరుచుకొనెనని, అనంతవర్మ తామ్ర శాసనములో పేర్కొనబడినది[17].

ప్రతాపరుద్రుడు ప్రాంతీయ పాలనను ప్రోత్సహించేవారు. పరిపాలన సౌలభ్యత కొరకై, వారి ఆక్రమణప్రాంతములను నాడులుగా విభజించి, అందులోని ముఖ్య పట్టణములను, కటాకములుగా(రాజధానులుగా) చేసునేవారు. యువరాజులని కటాకమున నిలిపి, వారిని దండనాయకులను చేసేవారు. ఆక్రమములో వీరభద్రుడను, కొండవీడుకి దండనాయకుడిని చేసిరి. ప్రతాపరుద్ర మహారాజు దక్కనులో దక్షిణమందున పాకనాడు రాజధాని అగు **ఉండ్రుగొండ** కోటని ఆవాసము చేసుకుని పరిపాలనను సాగించిరి అని వేల్చేర్ల తామ్ర శాసనములో సువర్ణాక్షరాలతో లిఖించబడియున్నది[18,19].

---

[16] History of Orissa
[17] south indian inscriptions
[18] Epigraphia Indica Vol14 page 208
[19] Journal of Andhra historical research society Vol 11 page 50-55

ప్రతాపరుద్ర గజపతి సామ్రాజ్యమున ఉండ్రుగొండ కోట మహాదుర్గాముగా విరాజిల్లినది[20]. దక్షిణాన, ఉండ్రుగొండతో పాటుగా రాజమహేంద్రవరము, ఉదయగిరి మరియు కొండపల్లి కోటలకి కూడా ప్రాముఖ్యత ఉన్నదని దీప్తి రే రాసిన పుస్తకములో లిఖించబడి వున్నది.

**వేల్చేటి తామ్ర శాసనము ప్రకారము సాకా సంయట్ 1432 అనగా క్రీ శ 1510, సుర్యవంశీయుడయిన శ్రీ శ్రీ పంచగౌడాది నాయకుడు, పంచనంది చోళమండల నాయకుడు, త్రిభువన తోడరమల్ల, రణబనిజర, ప్రతాపవీరవీర, శ్రీ వెంకట గజరాజ, మరియు ప్రతాప మార్తాండ ప్రతాపరుద్రుడు, ఉండ్రుగొండ మహాదుర్గమునయున్న కొలిమిలో మహారాణిసమేత ఆసిన్నులయ్యి బెహర(కరణం), పాత్ర, మహాపాత్ర, సామంతుల సమక్షమున పులుగుల్ల వాసియగు దామయ్య కుమారుడు భరద్వాజస గోత్రికుడగు యజుర్వేద పండితుడగు కొండయ్య అను బ్రాహ్మడికి వెలిచెర్ల అను గ్రామమున కరణీకము కట్టబెట్టి ప్రధానమును బహుకరించిరి[21].**




[20] Prataparudra deva - The last suryavamshi king of Orissa
[21] Journal of Andhra historical research society Vol 11 page 50-55

## Text.

*First Plate: Second Side.*

1. Gaṇānām = adhipaḥ pāyāt gaṇḍa·matt= āli-nisvanai(ḥ) | bhakta-saṁ-
gbghāta vighnaukhān vārayan vāra-
2. ṇānanaḥ || Pārāvāra visṛṁkhkalōrmi-paṭali pathyā nimagnāṁ
bhuvaṁ | daṁshṭrāgrēṇa samu-
3. ·ddharan sa-pulakai (s)svēd = odgamām-ātmanaḥ | saṁsargg = ānubha-
vēna rōma-paṭalī lvē(svē)dōda-binddū-
4. niva | krīḍa-krōḍā kaḷebarovatu sadā saptārṇṇavīm = udvahan ||
Asti-trayī mūla-mū-
5. rttir-ādityo mahasānnidhi | aṁbhōjinīnāṁ jīv = ātur-Harēr-dakshiṇa-
lōchanāṁ || Tada-
6. nvayadhā vudabhūn-mahaujāḥ kaḷānidhiḥ Śrī Kapilēndranāmā |
yat-kīrti-chandra-dvita-
7. y = ōri-bhūbhṛt | karāṁbujātāni nimīlayantti || Sa Bhūmipatir-
Dakshiṇabhūmipā-
8. lān vijitya viśrāṇana-pārijātaḥ | Ananya-sādhāraṇa sāhasa śrīr-
jagrāha paśchāt-Tye
9. lungāṇa-durggān || Puṇyāis-tadīyyai Purushōttamās-sat-putra =
ōbhavat Śrī Pura

10. shōttamēndraḥ | sugandhayas tstat-kavitāvilāsā saṁkhyāvatāṁ
karnna(karṇa) = rasāyanāni ||
11. divā-niśaṁ tasya mahīśvarasya pratāpa-bhānau pari-dṛśyamānē |
nāk = āpagāyāṁ nalināni ni-
12. tyaṁ n = āti praphullaṁtti na-kuṭmalaṁti || Putrōbhavat-tasya
Gajēśvarasya Pratāparudraḥ-parasainya-

*Second Plate: First Side.*

13. raudraḥ sa-Gauḍarājasya balāni jitvā | praty = agrahīd (t) rājyam-
adhijya-dhanvā matt = ēbha-
14. kuṁbbhau samarēshu yasya dṛshṭvā palāyya sva-puraṁ praviśya |
bhay = ākulō Gauḍa·3
15. patiḥ kadāpi | bibbī-kuchau n = ēkshitum-ihatē sma Sa·
bhūpatir-mahārajēndra Para-
16. mēśvaraḥ | Śrimad-Rājādhirājendra-Pañcha-Gauḍ-adhināyakaḥ ||
Yaśasvī vīrakēdarō Māna-
17. Gōvinda- lāṁchhanaḥ | Vidyānidhiḥ Pāṁkanaṁḍi-Chōka (ḷa)
maṇḍala-nāyakaḥ || Tribhuvana-Tōḍara
18. mallō-Raṇa-baṇi-jāraḥ pratāpa-vīra-varaḥ | Śrī Venkkaṭa-Gajarājaḥ
Pratāparudraḥ

19. pratāpa-mārttāṁḍaḥ Vuṁḍṛkoṁḍa-mahā-durgga-kaṭakē maṇi-
śōbhitē |

20. Siṁhyasanē(siṁhāsanē) sāmāsīnau vidvajjana-samāvṛte || Pātrair-
Beharā(Behrā) Mahā-

21. Pātrais-sāmanttai parisēvitaḥ | pālayan pṛthivīṁ sarvvāṁ Puruhū

*Second Plate: Second Side.*

22. ta-yiv = āparaḥ Kara-Rā n = ābdhi-sitāṁśu saṁkhyāka śaka-
vatsarē | Pra-

23. mōdud = anybdavarē māsē Kārttika-nāmani || śukla-tritīyyā
(tṛtīya)divasē Bhā-

24. rggavasya cha vāsarē Vū(U)dayāchala-durggasya pūrvvabhāgē
pratishṭ(h)itē Ja-

25. ladankki-sthalē Pāṁkanaṇḍi-sīmni virājitaṁ .Velicherla-grāma-
ratnaṁ Pulu.

26. gulta-nivāsinē || Śri Bhāradvāja-gōtrāya Yajuś-śākhā-pravarttinē
Nāra-

27. yaṇa-yajvanah-pautrāya Dhammayasy-ātma-sūnavē | Koṇḍaya-
dvijarājā-

28. ya samasta-guṇa-śōbhinē | sa-hiraṇy = ōdakair-ddhārāpurvaṁ
kṛtvā samādarā-

29. t || Shaṭ-triṁśad = āvēdana karahitaṁ nirupādhikaṁ āchandr =
ārkaputra-pautra pāra-

30 ṁ-pary = ānuśasanaṁ || Ādi-krayādi-yōgyaṁchcha sarva-bhōga
samanvitaṀ | prāda-

*Third Plate: First Side*

31. Durggā-Jagannātha-sannidhau dharma- vṛddhayē || Tasya-
grāmasya Sīma-chihnāni Śilāstaṁ-

32. bhai-śisthai-jñēyāni || Grāmaṁ-tūrppuna daṁḍḍu-dōvanu-
guntanu-rāinni [ | *] Ajñēyāna

33. charllōnu-viḍanḍlalō rāi [ | *] Dakshiṇāna Chēmuḷḷaguṁṭanu
ā-paḍumaṭi-kaṭṭuvanu rā-

34. inni Nairuti-mūlanu Rēvaḍiguṁta-paḍumaṭi-kommuna rāi
paḍamaṭa-nilvu-rāi [ | *] Vāyu-

35. vyāna Vaṁgudaṁḍḍa-rāi Uttarāna-Vuppuṁ-jervu-tūrpuṁ-
gommuna rāi | Īśānyānā)-

36. Mudulla-guṇṭta-dṁḍḍaanu rāyi Ivi-yella polam-saṁjñalu || Ēkaiva-
aginī lōke sarvvē-

37. shām-ēva bhūbhujāṁ na-bhōjyā na-karagrāhya vipra-dattā
vasuṁdharā || Sva-da-

38. ttāṁ para-dattām-vā yō-harēd-vasudhaṁ-imaṁ shashṭhir-
varusha sahasrā-

39. ṇi vishṭayāṁ jāyatē krimiḥ

ప్రతాపరుద్రుడు తెల్లవారుజామున సూర్యోదయానికి రెండుగంటలముందే లేచి మొదటిగా బ్రాహ్మణులని మాత్రమే చూసేవారు. ఆతరువాత వారి ఆస్థానంలో గల పదహారు పత్రులతో కలిసి ఇరవయి మైళ్ళు తగ్గకుండా గుర్రపుస్వారీ చేసేవారు, ఆతరువాత స్నానసంధ్యలాచరించి జగన్నాధుని దర్శించుకొని కైంకర్యములాచరించి, ఫలహారము భుజించి, ఆపై సంక్షిప్త రామాయణమును పఠించి, దినచర్యను ప్రారంభించేవాడని, రాయవాచకమున చెప్పబడి వున్నది. పరిపాలనా దక్షత అచింతం,

అమితపరాక్రమవంతుడు, కళా పోషకుడు, సంస్కృత పండితుడు. ఈయన పాలనా యుగాన్ని ఒరియా సాహిత్యానికి సువర్ణ దశగా భావిస్తారు. సంస్కృత కవి పండితులను ఆదరించి పోషించాడు. ఈయన ఆస్థానములో సంస్కృత, ఒరియా కవులతో పాటు అనేక తెలుగు కవులు కూడా ఉన్నారు. ప్రతాపరుద్రుడు వైష్ణవ సాంప్రదాయాన్ని పుచ్చుకొని, ఎన్నో వైష్ణవాలయలను తన పాలనలో నిర్మించారని లోకోక్తి. బ్రాహ్మణ కరణీక(బెహెర) విధానము గజపతుల శైలి అని ఒక వాదన కూడా వుంది.

ప్రతాపరుద్రుని పాలనలో ఒక దశాబ్దము ప్రజలు సుఖసంతోషాలతో రాజ్యము సస్యశ్యామలముగా విరజిల్లినది. క్రీ శ 1509 బెంగాల్ సుల్తానగు అల్లాద్దీన్ హుస్సేన్ షా, గజపతి లేనివేళ, అదునుచూసి సైన్యాధక్షుడగు ఇస్మాయిల్ ఘజిని దండయాత్రకు పంపించినాడు. ఇది తెలుసుకున్న ప్రతాపరుద్రుడు హుటాహుటిన, తగిన సైన్యబలముతో కళింగకు వెళ్ళినారు. అప్పుడికే జరగాల్సిన నష్టం జరిగిపోయినది. ఇస్మాయిల్ ఘజి సైన్యబలముతో కళింగ రాజధానియగు కటక్ ని ఆక్రమించి పూజరులపై అకృత్యాలు చేసి, అక్కడి గుడిగోపురాలను నాశనం చేసెను. రుద్రసేన హోరాహోరిగా పోరాడి తిరిగి ఆక్రమించుకొనెను. ఆతరువాత మందారణ కోటని అప్పటికే ఆక్రమించుకున్న అల్లాద్దీన్ సేనతో పోరాడి కోటను చేజారనివకుండా కాపాడుకొనెను.

తుల్వ వంశమున నరసరాజు తరువాత అతని కుమారుడు వీరనరసింహరాయలు కొంతకాలము విద్యానగర సంస్థానము పాలించి మరణించెను. అనంతరము శ్రీకృష్ణదేవరాయలవారు (క్రీ.శ. 1509 ఫిబ్రవరి 4 వ తేది) విద్యానగర సామ్రాజ్యమునకు పట్టాభిషిక్తుడయ్యెను. రాజ్యకాంక్షతో రెండు సంవత్సరములు సైనిక బలము వృద్ధిచేసుకోనెను. ఆతరువాత దిగ్విజయాత్రకు, గుర్రపు దళములు, లక్షల సైనికుల సమూహంతో బయల్దేరి ఉదయగిరిని ముట్టడించెను. బెంగాలు సుల్తానుతో యుద్ధము వలన వర్తమానము పంపినప్పటికినీ ప్రతాపరుద్రుడు వచ్చేవీలుపడలేదు. ఉదయగిరి, శత్రు దుర్భేధ్యమైన కోటగిరి కావున, పద్దెనిమిది నెలల భీకర యుద్ధము తరువాత కైవసము చేసుకొనెను. క్రీ శ 1516 ఉదయగిరికోట స్వాధీనవార్త వినగానే ఉండ్రుగొండ, రాజముండ్రి, కొండపల్లి మొదలగు దండనాయకులని ఏకము చేసి ఖమ్మం మెట్టు వద్ద అరవైవేల విలుగాళ్ళతో, గజరాజులతో, తన బలము నంతయు సమకూర్చి రాయలసైన్యము నెదిరింప దలపడెను. రెండు పక్షములు, వారికి భయంకర సమరము జరిగెను. గజపతుల సైన్యము చాలావరకు నష్టపడెను. ఇది తెలుసుకున్న ప్రతాపరుద్ర మహారాజు, లక్షల

సైన్యము తీసుకుని బయలుదేరిరి. నిద్రాహారాలు లేక శల్యమయి ఉన్న బయట పడిన ప్రాణములు దక్కవని వీరభద్ర గజపతి, వీరభద్రపాత్రుడు, రాచూరి మల్లాఖానుడు, ఉద్ధండఖానుడు, రాచిరాజు శ్రీనాథరాజు, లక్ష్మీపతిరాజు, జన్యామలక సవాపాత్రుడు, బాలచంద్రమహాపాత్రుడు మున్నగు వీరులందఱు లొంగిపోయిరి. యువరాజు వీరబధ్ర గజపతి అవమానభారమోపలేక ఆత్మహత్యచేసుకొనిరి. పుత్రశోకముతో బాధపడుతూ, సామంతులందఱు కృష్ణరాయలకులోబడినారనియు, తాను ప్రతిఘటించి లాభములేదనియు దలంచి రహస్య ప్రదేశమున దాగి భవిష్యత్కర్తవ్యమును గూర్చి యోచించుచుండెను. తిమ్మరసు, ప్రతాపుని గూర్చి, వారు తుర్ష్కరాజులవలె కాదు, మనవలె ధర్మపాలకులని బోధించుటచే, శ్రీకృష్ణదేవరాయలు, గూఢచారితో విజయకాంక్ష తప్ప రాజ్యకాంక్షలేదని, సంధికి వర్తమానము పంపిరి. ప్రతాపుని బంధువులు, బందీలయి ఉన్నందున మరో మార్గము లేక, సంధికి ఒప్పుకొని, వారిని, వారి సమంతులని విడిపించిరి. ఆతరువాత తనకూతురగు తుక్కాదేవిని రాయల వారికిచ్చి వివాహము జరిపించెను. అందుకు బదులుగా వారి ఆధీనములోవున్న సైన్యమును, కోటలను వదిలి జైత్రయాత్రను కొనసాగించినారు. ఆతరువాత ప్రతాపరుద్రుడు, ఉండ్రుగొండ కటాకముగా క్రీ శ 1540 వరకు పాలించి మరణించినారని చరిత్ర చెబుతోంది[22].

ప్రతాపరుద్రుని సైన్యబలము, చతురోక్తులు యుద్ధరీతి ఎరిగిన కుతుబ్షాహిలు అతడి ఆధీనములోనున్న దుర్గములజోలికి వెళ్ళే సాహసము చేయలేదు. ప్రతపుడి తదనంతరం గజపతులరాజ్యం విచ్ఛిన్నమయిపోయినది. ఆతరువాత తెలంగాణా లోని కోటలన్నియు కుతుబ్షాహి సామ్రాజ్యాధిపతి అయిన కులి సుల్తాను ఆధీనములోకి వచ్చినవి. ఆలియ రామరాయలు విజయనగరమును పరిపాలించు చుండగా, ఉండ్రుగొండ, దేవరకొండ, నల్లగొండ మొదలగు మహాదుర్గములు, గోల్కొండ కుతుబ్ షా ఆధీనములోనున్నవి. బీజాపూర్ సుల్తానగు అలీ ఆదిల్ షా, రామరాయుల స్నేహితుడు. కళ్యాణి ప్రాంతమందు బెంగాల్ సుల్తానగు ఆదిల్ షా రాజ్యముండెను. క్రీ శ 1563 కుతుబ్ షాహిలు కళ్యాణిని ముట్టడించారు. ఆ చర్యకు, రామరాయలు ఆగ్రహించి, గోల్కొండ రాజ్యములయిన కొండపల్లి, మచిలిపట్టణమును ముట్టడించుటకు, కొండవీటిని పాలించే తన మేనల్లుడగు సిద్ధిరాజు తిమప్పని నియమించెను. అలాగే గోల్కొండ ముట్టడికి తన తమ్ముడగు వెంకటాద్రి రాయలును నియమించెను. విధయాద్రి, సీతాపతులను

[22] https://te.wikisource.org/wiki/ ఆంధ్ర_వీరులు/కృష్ణదేవరాయలు

రాజముంద్రి, ఏలూరు ప్రాంతములపైకి పంపెను. ఆ విషయము తెలుసుకున్న ఇబ్రహీం షా, హుటాహుటిన తిరిగి రాజదానికి పరుగులుతీసేను. తమ సేననాయకులలో సమర్థులయిన ముస్తఫా ఖాన్, అజాంఖాన్, యాకుబ్ ఖాన్, చింతలకుంట ధర్మరావులని సైన్యమిచ్చి విజయనగర సామంతులపై దండయాత్రకు పంపిరి. పూర్వము ఉంద్రుగొండని పాలించిన సింగమ నాయకుల సంతతియగు వెలుగోటి నాయకులూ, పెద తిమ్మ, నాయన, యర తిమ్మలు ముష్కరుల మెడలు వంచి, ఇబ్రహీం ఖాను పంపిన కొందరు సేననాయకులని హతమార్చిరి. రామరాయుడు అల్లుడయిన జోతుమరాజును, ఇరవయి వేల అశ్వములు, లక్ష విలుగాళ్ళ సైన్యముతో ఇంద్రకొండకి పంపిరి. ఉంద్రుగొండ కోట శత్రుదుర్భేధ్యంగా తీర్చిదిద్దబడిన కోట. శత్రువు రాకలను పసిగట్టి ఎక్కడికక్కడ వారిని మట్టుబెట్టే విధంగా వైవిధ్యంగా నిర్మించబడిన ఈ కోట నిర్మాణ తీరు అద్భుతం. ఎత్తయిన కొండలపై ఎంతో పటిష్టంగా నిర్మించిన పెద్ద కోటగోడలు లావుపాటి గ్రానైట్ రాళ్ళతో ఎన్నిమిది కొండలు చుడుతూ ఉంటాయి. ఎక్కడికక్కడ శత్రువుల రాకని కనిపెట్టేల పహారాలు వుంటాయి. శత్రువులను తికమక పెట్టే విధంగా దర్వాజలు కలవు. కోట చుట్టూ, కొండని అధిరోహించకుండా జాలు దర్వాజాలు, నీళ్ళు వెళ్లేందుకు గోడల కింద రంధ్రాలు కలవు, ఆ రంధ్రాలనుండి, తైలము లేదా నీళ్ళుపోసి శత్రువుల్ని జార్చడం దీని ప్రత్యేకత. అలా ఉంద్రుగొండ నాయకులు జొతమరాజ్ తో చాలా రోజులు యుద్ధం చేసిననూ కోటలోకి ప్రవేశించలేకపోయారు. ఈ పోరులో ఇరువురు సమవుజ్జిలుగా తేలిరి. అందుకొరకై జగ్దేవరావు సంధిమేరకు, ముస్లిం పాలకుడిని కాశి రావు బంధించి అప్పగించిరి. కాగా అటు వెంకటాద్రి, ఇబ్రహింల పరిస్థితి కూడా ఎటుపాలుపడలేక అలానే వున్నది. యుద్ధపరాక్రమవంతులయిన, రాయలవారి సేననాయకులు ఉండగా గెలవడం అనివార్యమని తలచి గోల్కొండ సైన్యధ్యక్షుడయిన ముస్తఫా ఖానును సంధి చేయుమని ఇబ్రహీం షా పంపిస్తాడు. సంధికి ఒప్పుకొని రామరాయుడు ఉంద్రుగొండ, పానగల్ మరియు కోవెలకొండని బదులుగా ఇవ్వమని అడుగుతారు. ఆతరువాత ముస్తాఫఖాన్ రాజద్రోహానికికాను కాశిరావు (కేశవ రావు) ని ఉరితీసినారని తెలుస్తున్నది[23]. ఆవిధముగా, ఉంద్రుగొండ మరల చేతులు మారి, రాయల వంశమున కొలువుతీరినది.

రామరాయుడి పిదప రాయలవంశము క్షీణించడముతో ఈ కోట మళ్ళీ చేతులు మారి కుతుబ్ షాహిల చేతికి వెళ్ళిందని గ్రామస్తులు చెబుతారు. ఈ భీకర యుద్ధాలతో భీతిల్లిన

---

[23] Mughal rule in Golkonda

ప్రజలు, ప్రాణాలు కాపాడుకొనుటకు గ్రామము వీడిరి. క్రీ శ 18 వ శతాబ్దములో నిజాము ఆధీనములో ఉన్నప్పటికీ ఈ చుట్టుపక్కన జనావాసాలు లేకుండా వుండేనని ప్రముఖ చరిత్రకారుడు రాబర్ట్ స్వెల్ పేర్కొన్నాడు. నిజాం పరిపాలనలో సైనికుల నివాసంగానే ఉపయోగించినారని తెలుస్తున్నది. చరిత్రకారుడు BN శాస్త్రిగారు అన్నట్టుగా నిజాం పాలనా క్రీ శ 1936 ఆదర్శప్రాయంగా ఉండేదట. కాని బహాదుర్ యార్ జుంగ్ ఎప్పుడైతే ఇత్తెహాదుల్ అధ్యక్షుడయ్యాడో, అప్పటి నుండి, నిజాం యొక్క ఉద్దేశాలు మారిపోయి, నిరంకుశ పాలకుడయ్యాడని, ఆయన పేర్కొన్నారు. 1947 లో అందరికి స్వాతంత్రం వచ్చిననూ, హైదరాబాద్ స్టేట్ ఇంకా నిజాంల పాలనలోనే ఉండేది. ఎన్నో ఉద్యమాలు చేసి భారతదేశములో ఎంతోమంది నాయకులూ, వారి జీవితాలను త్యాగము చేసినారు. అయితే 1948 september పదమూడున మేజర్ జనరల్ AP రుద్ర సశాస్త్రా శకతములతో జాతీయ పథకం రెపరెపలాడుతుండగా, పాలేరు నదిని దాటి, నల్లబండ గూడమువైపు చొచ్చుకొని వచ్చినారు. రజాకారులు, పోలీసులు, భారత సైన్యమును ఏమాత్రము, ఎదురించలేకపోయెను. ఏనుగుల ఊరేగింపు ముందు కుక్కల అరుపులవలె పట్టించుకోకుండా నడువసాగెను. ప్రజలంతా హర్షధ్వానాలతో, ఎదురెళ్ళి స్వాగతము పలికిరి. సూర్యాపేట వద్దగల ఉండ్రుగొండ క్యాంపు చాల పెద్దది. నిజాం సైన్యం రజాకార్ల బృందాలను, పోలీసులను అసంఖ్యాకముగా మోహరించెను. ఉండ్రుగొండ కోట ఆవాసముగా నిజం సైన్యము, బారత సైన్యమును ఎదుర్కొనుటకు సంసిద్ధమైనది. 1HL హైదరాబాద్ లాన్సర్స్, 4HL hyderabad lancers, 10HRS rifles, పటారాలు, కలిగిన ఈ స్థలం, శక్తివంతమైన సైనిక శిబిరంగా చెప్పబడింది. అయితే ఎంత మొహరించుకున్నపటికి, ముందుగా ఒక విమానము వచ్చి చూసి వెళ్ళినది. ఒక గంట తరువాత విమానము వచ్చి, సైనిక శిబిరాలనంతటిని బాంబులతో భారత యూనియన్ ధ్వంసము చేసినది. బాంబులు రాజమందిరములమీద వేయడము వల్ల అవి ధ్వంసం అయ్యాయని ఇక్కడ స్థానికులు అనుకుంటారు. ఇలా నిజాము పరిపాలన నుండి విముక్తికై, ఉండ్రుగొండ, దానివంతు పాత్ర పోషించినది.

ఉండ్రుగొండ తవ్వినకొద్ది దొరికే చరిత్ర భాండాగారం, అనిన ఏ మాత్రము అతిశయోక్తిలేదు. పద్దెనిమిదవ శతాబ్దంలో ప్రచురితమయిన Archaeological survey of Southern India, Epigraphia Indica vol 28, mysure guezette మొదలగు ఎన్నో పుస్తకాల్లో ఉండ్రుగొండ గొప్ప చారిత్రక నగరమని, కాపాడుకోవలసిన బాధ్యత ఉందని రాసినారు. ప్రముఖ చరిత్రకారుడు రాబర్ట్ స్వెల్ రాసిన పలు పుస్తకాల్లో ఉండ్రుగొండ, దాని

ప్రముఖ్యతను వివరిస్తూ గొప్పగా రాసినారు. క్రీ శ 1900 వ శతాబ్దంలోనే Archoelogical survey Lists: Nizams Territory అనుపుస్తకములో ప్రముఖ పురావస్తుశాఖ నిపుణుడు నల్గొండ జిల్లాలో భువనగిరి తరువాత కచ్చితముగా భద్రపరచాల్సిన ఆవశ్యకత ఎంతగానో ఉన్నదని నొక్కివక్కాణించి చెప్పిరి.

*The monuments in classes I and II should be further sub-divided, thus—*

*I (a) and II (a).—Monuments in the possession or charge of Government, or in respect of which Government must undertake the cost of all measures of conservation.*

*I (b) and II (b).—Monuments in the possession or charge of private bodies or individuals.*

56 ARCHÆOLOGICAL SURVEY LISTS: NIZÂM'S TERRITORY.

IIa. 74. **Undrugonda,** 5 miles south-east of Sûrayapet. An ancient fortress upon a hill near which is an old *bâuli* or well. Narsimha Svâmi's temple is near by. The village has for centuries been unpopulated.

LINGAGIRI ZEMINDARI.

LINGAGIRI.—The residence of a zemindar, isolated from British territory and entirely surrounded by Nizâm's villages, 23 miles west of Jaggayyapēṭa, or *Bēṭavōlu* (*Betavole*). On a black granite slab west of the village is an inscription, bearing date *Śaka* 1096 (A.D. 1174), recording a grant of land to the Lingagiri temple. South-west of the village there is a stone pillar on which is an inscription. The copy sent to me of this last is unintelligible.

UNDRAKONḌA or UNDRAKŌṬA.—Hill fort in the Nizâm's dominions, 30 miles west-north-west of Nandigâma, 10 miles west of Munagala. (*Oondrakoṇḍa.*) As this place is only 4 miles from British territory and is highly interesting, I think it is advisable to notice it. There are several forts on the hills with strong lines of fortification and gateways, and a rock staircase for the ascent. There is a tank at the foot of the hill, of which the water is always pure, and it is highly prized by the neighbouring villagers. When they take water from it for their fields they invariably drop a small coin into the tank in payment. Near this is an old deserted temple on a rock surrounded by walls and gates. This place is now covered with forest. Not far off is a building on the summit of a lofty and almost inaccessible peak. The building is said to have been the "residence of a dancing-girl." It is important that this should be inspected, as, for some reason or other, the inhabitants of this tract always confer that appellation on the remains of Buddhist topes. On another hill near are the remains of wells and lines of fortification. In the midst of these hills is said to have been a town, probably the residence of the garrison, defended by walls and gates. The villagers state that the fort has been in ruins for 500 years, but that in older days the Reḍḍi chiefs occupied it. There are large and deep caves in these rocks overgrown with forest and difficult to get at. Whether these are natural or excavated, I have not been able to learn. Undrakōṭa is easily reached from Munagala.

Five miles south by east of Undrakōṭa, and 2 miles west of Nēlamarri in the Munagala Zemindari (*Neallamurry*), are two small caves in a hill. It seems doubtful whether they are natural or rock-cut. They are said to be unornamented, but to have rounded roofs.